# Awareness Rally on Drug Abuse

The NSS Unit of [Institution Name] conducted an **Awareness Rally on Drug Abuse** followed by a **pledge ceremony** to mark the observance of the *International Day Against Drug Abuse and Illicit Trafficking*. The event aimed to sensitize students and the community about the dangers of drug abuse and to promote a healthy, drug-free lifestyle. The rally commenced from Usharama Campus and concluded at Telaprolu covering a distance of approximately 4 km. A total of **100 NSS volunteers** participated in the rally. The students carried banners and posters with slogans like:

- “Say No to Drugs”
- “Drugs Destroy, Life Rebuilds”
- “Be Smart, Don’t Start”












ఆంధ్రప్రభ

# విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

## ఎక్సైజ్ సీఐ వైజీవీ రమణ, ఎస్ఐ గోవిందు
## జిల్లా వ్యాప్తంగా అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవ ర్యాలీ

**బంటుమిల్లి, జూన్ 26, (ఆంధ్రప్రభ)** : విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని బంటుమిల్లి ఎక్సైజ్ సిఐ వైజివి రమణ అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం మానక ద్రవ్యాల దుర్వినియోగం -అక్రమ రవాణాపై అంతర్జాతీయ దినోత్సవం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా బంటుమిల్లి ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వై .జి .వి.రమణ పాల్గొనీ మాట్లాడుతూ నేడు యువత మాదకద్రవ్యాలముసుగులో జీవితాలు సర్వనాశనం చేసుకుంటున్నారని అన్నారు. కాబట్టి వీటికి దూరంగా ఉంటూ, ఉన్నతమైనటువంటి వ్యక్తిత్వం కలిగిన జీవితాలుగా ,యువత మార్చుకోవాల్సినటు వంటి అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. అలాగే కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ .ఎస్ .జగన్ మోహన రావు మాట్లాడుతూ ఈనాటి యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ,అక్రమ రవాణా విషయంలో జీవితాన్ని పతనం చేసుకోకుండా ఉండేటందుకు సూచనలు చేశారు .ఈ కార్యక్రమం కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి .బి .ఆనంద కుమార్ సారధ్యంలో జరిగింది. అనంతరం వీరి సారధ్యంలో అంతా కలిసి మాదక ద్రవ్యాల నివారణకు ప్రత్యేక ప్రతిజ్ఞ చేశారు .తర్వాత కళాశాల విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులు అందరూ కలిసి ఈ అక్రమ రవాణా నివారణకు , మాదకద్రవ్యాల దుర్వినియోగానికి ర్యాలీగా నగర వీధుల్లో తిరుగలాడారు. ఈ కార్యక్రమంలో ఒఆఈ కోఆర్డినేటర్ ఆర్ .హిమాలినీ దేవి డాక్టర్ సత్య రాజేష్, జ్యోత్స్న,సుజాత ,చలం ప్రసాద్ , రామారావు మొదలైన వారు పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు కూడా ఈ అంశంపై వారి వారి అభిప్రాయాలను వెలిబుచ్చారు

**ఉంగుటూరు** : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఉంగుటూరు ఎస్సై యు గోవిందు తెలిపారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం మండల కేంద్రమైన ఉంగుటూరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు,ఎంపీడీవో, తాసిల్దార్,ఎంఈఓ-2 వివిధ శాఖల అధికారులతో అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఎస్ఐ యు. గోవిందు మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు.తెలిసి తెలియని వయసులో సరదాకు మొదలుపెట్టిన మత్తు పదార్థాల వాడకం తరువాత యువత భవిష్యత్తును అంధకారంగా మారుస్తుందని హెచ్చరించారు. ప్రారంభంలోనే వాటి జోలికి పోకుండా ఎవరు ఎంత బలవంతం పెట్టిన లొంగక నిగ్రహంగా ఉండి చదువు పైన దృష్టి పెడితే అద్భుత ఫలితాలు సాధించవచ్చని సూచించారు.విద్యార్థి దశనుంచే క్రమశిక్షణ పాటిస్తూ మత్తు పదార్థాల జోలికి పోకుండా ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ దిశగా కష్టపడి చదువుకుంటే జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఇ. సత్య కుమార్,తాసిల్దార్ జే. విమల కుమారి,ఎంఈఓ-2 జె.సాంబశివరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుని సిహెచ్.అనిత,పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎక్సైజ్ సీఐ వైజీవీ రమణ

**ఉంగుటూరు** : మాదకద్రవ్యాల వ్యసనం జీవిత వినాశనానికి దారితీస్తుందని తేలప్రోలు ఉషారామా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకేఎస్వి ప్రసాద్ అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని ఉషారామా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నిర్మూలనకు అందరూ సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఉన్నత చదువులు చదువుకుని తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. కళాశాల పరిసర ప్రాంతాల్లో ఎవరైనా మాదకద్రవ్యాలు అమ్ముతున్న లేదా సేవిస్తున్న పోలీసులకు సమాచారం అందజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వీస్ శ్రీహరిబాబు,కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ఉంగుటూరులో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎస్ఐ గోవిందు




తేలప్రోలు ఉషారామ ఇంజనీరింగ్ కళాశాలలో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయిస్తున్న విద్యార్థులు